

## బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచాలి...పిఆర్టియు

ఎర్రుపాలెం,నవభూమి,మే 9 : బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని పి ఆర్ టి యు జిల్లాఅధ్యక్షులువై వెంకటేశ్వర్లు అన్నారు. మండలకేంద్రం ఎర్రుపాలెంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పిఆర్ టియు సమావేశం లో వెంకటేశ్వర్లుమాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలోవిద్యార్థుల సంఖ్యను పెంచ డంలో ప్రతి ఉపాధ్యాయుడు కీలకపాత్ర పోషించాలని కోరారు.వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణలను జిల్లాకేంద్రంలోకాకుండామండలాలలో శిక్షణ(వికేంద్రీకరణ)కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగంలపై చేసినవ్యాఖ్యలనుఖండించారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు త్రీ సభ్య కమిటీ వేసి కాలయాపన చేయకుండా ఉద్యోగుల సమస్యలనువెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశారు.317జీవో ద్వారా ఉపా ధ్యాయులకు జరిగిన నష్టాన్ని నివారించి మెడికల్ గ్రౌండ్ లోనూ,స్పోజ్ ఉపాధ్యా యుల విషయంలో పూర్తిస్థాయిలో చర్యలుతీసుకోవాలనిఅన్నారు.ఈ సమావేశం లో జిల్లాప్రధానకార్యదర్శి రంగారావు, మండలఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదనమోహన్ రెడ్డి,బాబురావు,జిల్లా బాధ్యులు సంగిరెడ్డి,రవికిరణ్,కొండల రావు,మధిర మండల అధ్యక్షుడు సత్య నారాయణ రెడ్డి,మండలం బాధ్యులు ఎస్కే రమేష్,గోపికృష్ణ,రేణుక,అప్పిరెడ్డి, సాంబయ్య,లింగయ్య,కృష్ణ వేణి,తిరుపతి రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఘనంగా ప్రారంభం

### నాణ్యమైన విద్యకు కేంద్రంగా మారుతున్న కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలు




**మహబూబాబాద్ టౌన్ / కంబాలపల్లి, మే 09, నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా, కంబాలపల్లిలోని ఐకెపి సెంటర్ వద్ద ఉన్న వరి కొనుగోలు కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ కంబాలపల్లి, ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. లక్ష్మి, ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్, ఆవునూరి రవి, సువర్ణ, శ్రీజలతో పాటు కొనుగోలు కేంద్రంలోని రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఉప్పలయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోంది. మా పాఠశాల విద్యార్థులు సంపూర్ణ అభివృద్ధితో పాటు ఉత్తమ మార్కులతో విజయాలు సాధిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి ఈ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నిర్వహించడాన్ని స్థానికులు అభినందించారు.

## తెలంగాణ భవన్‌లో సరిహద్దు రాష్ట్రాల తెలంగాణ వాసుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**మహబూబాబాద్ టౌన్, మే 09, నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ సరిహద్దుల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, సరిహద్దు రాష్ట్రాల్లో నివసిస్తున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సకాలంలో సహాయం, సమాచారం, సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలూ నిరంతరాయంగా సేవలు అందిస్తుంది. సంప్రదించవలసిన వివరాలు:ల్యాండ్‌లైన్: 011-23380556వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ లైజన్ హెడ్: 9871999044 హైదర్ అలీ నఖ్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు: 9971387500జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్: 9643723157 సిహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్: 9949351270 ఈ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా. గౌరవ్ ఉప్పల్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**కాటారం,మే 5 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం,మలహార్ మండలాల్లో తేది.10/05/2025 శనివారం రోజున వళ్ళెంకుంట, తాడిచెర్ల 33 కెవి లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.కాటారం మండలంలోని దన్వాడ, గంగారం,ధామేరకుంట అలాగే మలహార్ మండలంలోని కొయ్యూరు,రుద్రారం,పెద్దతూండ్ల, మల్లారం, తాడిచెర్ల సబ్ స్టేషన్ ల పరిధిలో గల గ్రామాలలో శనివారం రోజున ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని,కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసాడు.

## సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ మాధవరెడ్డి



**కల్వకుర్తి,మే 9,నవభూమిన్యూస్ :-** కల్వకుర్తి మండలం ఎంగంపల్లి గ్రామంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి సిబ్బందితో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కమ్యూనిటీ పోలీసులు భాగంగా శుక్రవారం రోజు లింగంపల్లి గ్రామంలో కుడుముల శ్రీనివాస్ రెడ్డి,లంకాల ప్రశాంత్ రెడ్డి ల సహకారంతో ఒక లక్ష 50 వేల రూపాయలతో 13 సీసీ కెమెరాలు గ్రామంలో అమర్చడం జరిగింది.సిసి కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామాలలో దొంగ జరిగే దొంగతనాలను అరికట్టవచ్చని ఎవరైనా గ్రామంలో ఉంటూ అపరిచితులు వస్తే సీసీ కెమెరాల ద్వారా వెంటనే గుర్తుపట్టవచ్చని,గ్రామాలలో ఎలాంటి నేరాలనైనా సిసి కెమెరా ద్వారా అరికట్టవచ్చని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పోలీస్ సిబ్బంది లింగంపల్లి మాజీ సర్పంచ్ ఎగిరే సత్యం మాజీ ఉపసర్పంచ్ రామస్వామి కిరణ్ జహంగీర్ గుర్రాల రాజు కిషోర్ రెడ్డి రవి రామోజీ అల్లూరి, గ్రామపంచాయతీ సిబ్బంది సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి జయరాములు
- 100 ఏళ్లుగా సిపిఐ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు,, సిపిఐ నాయకులు




**వీపనగండ్ల మే 10 నవ భూమి :**బిజెపి రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం వీపనగండ్ల మండలం బొల్లారంలో సిపిఐ మండల మహాసభ మండల కార్యదర్శి వంకా గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,,, వందేళ్లుగా సిపిఐ ప్రజల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. ఇంతటి ఘన చరిత్ర మరే పార్టీకి లేదన్నారు.11 ఏళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించు చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు.139 సంవత్సరాల క్రితం కార్మికులు సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచిందన్నారు. సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు జీతం పెంచమని అడిగే హక్కు లేకుండా చేసిందన్నారు. కార్మికుల శ్రమను సంపన్నులకు దోచి పెట్టేందుకు సిద్ధమైందన్నారు. దేశంలో కార్పొరేట్ వ్యవసాయాన్ని తెచ్చి పేద రైతుల పుట్టగొట్టేందుకు నాలుగు నల్ల సాగు చట్టాలను ఇచ్చింది అన్నారు. రైతులు ప్రతిఘటించి పోరాడితే వెనక్కు తగ్గిందన్నారు. మళ్లీ అలాంటి చట్టాలను తీసుకురారని గ్యారంటీ లేదన్నారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పనులకు ప్రతి ఏటా కేటాయింపులను తగ్గిస్తుందన్నారు. లౌకిక రాజ్యాన్ని హిందూ రాజ్యాంగా మార్చేందుకు రాజ్యాంగం స్థానంలో మన ధర్మ శాస్త్రాన్ని ప్రవేశ పెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినా ఆపరేషన్ కగార్ ను కొనసాగిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు పోరాటానికి గ్రామస్థాయిలో క్యాడర్లను ప్రజలను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్, వంక గోపాల్,మండల నాయకులుఎం. కురుమయ్య, చల్మారెడ్డి, రంజాన్, కృష్ణయ్య, తిరుపతయ్య, వేమన్న తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు.

# ఆపరేషన్ చేయూతకు ఆకర్షితులై..

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట 38 మంది మావోయిస్టులు లొంగుబాటు
- కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడండి..జనజీవన శ్రవంతిలోకి రండి: ఎస్పీ పిలుపు





**కొత్తగూడెం మే 9 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆపరేషన్ చేయూత ఆకర్షితులై ఛత్తీస్గఢ్ మావోయిస్టులు బీజాపూర్ కు చెందిన 38 మంది జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట శుక్రవారం లొంగిపోయారు. ఇతర రాష్ట్రాల మావోయిస్టులు జిల్లాలో లొంగుబాటు పరంపర కొనసాగుతుంది జిల్లా పోలీసులు, సి ఆర్పీ ఎఫ్ 81, 141 బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆపరేషన్ చేయూతో కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని,వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న పార్టీ సభ్యులు ఇద్దరు, మిలిటీయా మెంబెర్స్ -16,వి సి ఎం -07, కే ఏ ఎం ఎస్ సభ్యులు ఆరుగురు -06, చైతన్య నాట్యమండలి సభ్యులు -03, జి ఆర్ దడి ఎస్ సభ్యులు -04.మొత్తం 38 మంది లొంగిపోయారు. వీరిలో 8 మంది మహిళలు,30 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ తక్షణ సాయం కింద నగదు అందజేశారు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ, ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి, కాలం చెల్లిన సిద్ధాంతాలు,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ అభివృద్ధి చెందితే తమ మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసి ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సందరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎస్పీ చెప్పారు. మావోయిస్టుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అమాయక ఆదివాసిలను పోలీసు ఇన్ఫార్మర్ల పేరుతో హింసిస్తు, అతికిరాతకంగా హత్య చేస్తున్నారని వివరించారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని జిల్లా పోలీసు తరుపున ఎస్పీ విజ్ఞప్తి చేశారు. విలేఖర్ల సమావేశం లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ ఆపరేషన్స్ రవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమల వారు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం మే 9 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు, భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం,సారపాక ఐటీసీ కే టి పి ఎస్,బి టి పి ఎస్, నవభారత్, కంపెనీల భద్రతాధికారులు సంబంధిత పోలీసు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలు,కంపెనీలలో ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ దానికనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు,వారి కుటుంబాలకు, చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు.తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల, కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. నిషేదిత మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు,కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి,ఐటీసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ,కే టి పి ఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బి టి పి ఎస్అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.


# సీతారామ ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలి

- సీతారామ కెనాల్ పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**కొత్తగూడెం మే 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లోని సీతారామయ్య ఎత్తిపోతల పథకం అక్విడెక్ట్ ( సూపర్ ప్యాసేజ్ ) కూలిన పిల్లర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,చేనేత, జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కు వెళ్లే కాలువ మార్గంలో మాదాపురం దాటిన తర్వాత 48.3 కి. మీ. వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే నీళ్లు కాలువలోకి బదులుగా బయటకు వెళ్లేలా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలింది, కూలిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మట్ట రాగమై, కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం నాటికి పిల్లర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా ఉన్న గడ్డి,చెట్లను, చెత్తను శుభ్రం చేయాలని, వర్షాకాలం గోదావరికి నీటి ప్రవాహం రాగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలని, అప్పుడు నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కెనాల్ ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభం నాటికి సీతారామ కాలువలో ఉన్న మరమ్మత్తులు, మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుందని అన్నారు.వచ్చే వర్షాకాలం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో ఉన్న చిన్న,మధ్యతరహ చెరువులు, ప్రాజెక్టులను నింపడానికి సన్నద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు వద్ద ప్యాకేజ్ 9 పనులను మంత్రి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇరిగేషన్ సీఈ ఏ. శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ ఎస్. శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయలక్ష్మి, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంపులను ప్రారంభించిన మేనక




**మంగపేట, మే 09(నవభూమి ):**సమ్మర్ క్యాంప్ లో భాగంగా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యాశాఖ సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగినది మన మంగపేట మండలంలో మంగపేట, కమలాపురం, రాజుపేట జడ్పీహెచ్ఎస్ లో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారిని పి మేనక సమ్మర్ క్యాంపులను ప్రారంభోత్సవం చేశారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉచితంగా డాన్స్ ఈజీ మ్యాథ్స్ సైన్స్ ప్రయోగాలు, డ్రాయింగ్ పై అవగాహన కల్పిస్తూ నేర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీ నుండి 15 రోజులపాటు అనగా 23వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అని మండల విద్యాశాఖ అధికారిని మేనక తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివే అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనిఆమె కోరారు.

## ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసుల దాడులను ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన









**మిర్యాలగూడ నవభూమి మే 9:-** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసుల దాడులను ఖండిస్తూ మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మిర్యాలగూడ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించటం అప్రజా స్వామికమన్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విజయవాడలోని సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు తనిఖీలు జరపటం. కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయటం పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడి అని ఆరోపించారు. పత్రికల్లో వచ్చే వార్తల పట్ల ప్రభుత్వాలు స్పందించాలి సమస్య ఏదైనా ఉంటే సరి చేయాలి అంతేకానీ తమకు వ్యతిరేకంగా కథనాలు రాస్తారా అంటూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, నామిరెడ్డి నరేందర్రెడ్డి, ఎండి.అస్లాం, ఎండి.అయ్యుబ్, ఖాజా నాజీముద్దీన్, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, బాలా జీరావు, భాస్కర్, జంగా లక్ష్మన్ యాదవ్, రామకృష్ణ, పుప్పాల యాదగిరి, రాచకోండ రమేష్, కాతోజు నాగాచారి. రాజారామ్, హరీష్. సునీల్, బంటు శేఖర్. కట్టబాబు, కందుల వెంకటేశ్వర్లు, పార్ధు, నాగభూషణం, పేర్ల వెంకన్న, అశోక్, శివ కృష్ణ, మాణిక్యం, దైద రవి, మంద సైదులు, ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, సీపీఐఎం నాయకులు అంజాద్. విష్ణు వున్నారు.

## జూలూరు పిఎసిఎస్ సీఈఓని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 09 :**విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉద్యోగులను హెచ్చరించారు.మండలంలోని అలీ నగర్ లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఇక్కడ హమాలీలు ఏర్పాట్లు లేవని సీఈవో ఈ సెంటర్కి ఒకసారి కూడా రాలేదని కలెక్టర్కు చెప్పడంతో వెంటనే కలెక్టర్ సీఈఓపై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే అతన్ని సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. వేసవికాలం కావడంతో తాగడానికి నీటి వసతి తో పాటు టెంట్ సౌకర్యాలను కల్పించాలని ఆయన తెలిపారు. ధాన్యం తేమ వచ్చిన తర్వాత వెంటనే ధాన్యం కాంటావేసి లోడింగ్ చేసి మిల్లులకు తరలించే విధంగా సిబ్బంది ఉండాలని ఆయన ఆదేశించారు.



## ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మే 9:-** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ చాటిన దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి లో 912 మార్కులు సాధించిన జటావత్ రాజేశ్వరి, బైపిసి ప్రథమ సంవత్సరంలో 430 మార్కులు సాధించిన పోలేపల్లి సౌశీల్యా రాణి, పదవ తరగతిలో 507 మార్కులు సాధించిన జాల విష్ణు, 505 మార్కులు సాధించిన జాల విశాల్ లను ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులతో ఇంటర్మీడియట్, పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులను పర్యవేక్షించి ప్రతిభను వెలికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్



నాయకుడు ధీరావత్ రవితేజ, ఉపాధ్యాయులు భాస్కర్, రాజు, రాము, శ్రీనునాయక్, హుస్సేన్, బాబ్లు, యాదగిరి, కవిత, అనిత, దుర్గ పాల్గొన్నారు.

## పుల్గర్‌చర్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ



**వీపనగండ్ల మే 10 నవభూమి :**వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం గ్రామ పెద్దల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు పుల్గర్ చర్ల గ్రామంలో అతి పురాతనమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చాలా ఏళ్ల నుంచి పూజలు అందుకున్నటువంటి ఎప్పుడు పెద్దలు కట్టించిన గుడి నిర్మాణం పురాతన కావడం వల్ల మరియు అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చి పెళ్లి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.గుడిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత గ్రామ పెద్దలు అందరూ కలిసి గుడి పునర్నిర్మాణం చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు ఇందులో భాగంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం త్వరగా నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎద్దుల వెంకటరెడ్డి, మరియు గుబ్బ బాల నారాయణ బుసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎద్దుల సురేందర్ రెడ్డి,మాణిక్య రెడ్డి,టీచర్ శీను,సుధాకర్, వడ్డే తిరుపతయ్య,నరేష్,బర్కలి వెంకటేశ్వర్లు,వడ్డే వెంకటస్వామి, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ బానోత్ నంద





**మహాముత్తారం మే09 నవభూమి::** మహాముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం రోజు సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ బానోత్ నంద ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాముత్తారం మండల మరియు గ్రామ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న ఉప తపాల కార్యాలయం ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానన్నారు. సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం మహాముత్తారం ప్రజల కల నెరవేరిన రోజన్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు తపాలా సేవలు అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజలందరూ భారత ప్రభుత్వ తపాల శాఖ ద్వారా అందించే బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్ట్ తదితర సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. తపాల శాఖ ద్వారా ప్రజల సొమ్ముకు పూర్తి భద్రత ఉంటుందని పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్, మండల సీనియర్ బిపిఎం చెరుకు సురేష్ రెడ్డి, శ్రీధర్, సత్యం,శంకర్, పోచయ్య, బోర్లగూడెం ఏబీపీఎం ఫుల్ సింగ్, సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 17 మంది బిపిఎంలు, నలుగురు ఏబిపిఎంలు, గ్రామస్తులు చకినాల రాజు, వేముల రఘు, లింగమల్ల సదవలి రావు, పుట్టల పోచయ్య, గంధం లచ్చయ్య, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడి ఇసుక రవాణాను నియంత్రించాలి

### ఇసుక క్వారీల లైసెన్స్ రద్దు చేయాలి

### అధిక లోడుతో ఇసుక లారీలు,పట్టించుకోని సంబంధిత అధికారులు



**కాటారం,మే 9 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వందలాది ఇసుక లారీలు అధిక లోడుతో వెళ్తుండడంతో ఆర్ఎంపీ రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిని ఇతర వాహనాలు ద్విచక్ర వాహనాల ప్రయాణానికి తీవ్ర ఆటంకం కలుగు తోందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు.శుక్రవారం మహాదేవపూర్ మండలం లోని కుదురుపల్లి గ్రామంలోని ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఇష్టానుసారంగా అధిక లోడుతో వందలాది లారీలు ఇసుకను తర లిస్తున్నారని,కాటారం సబ్ డివిజన్ పరిధిలో 10 ఇసుక క్వారీ లలో విచ్చలవిడిగా ఇసుకను డంపు చేసుకుంటూ అధిక లోడుతో లారీల్లో తరలిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించు కుంటున్నారని, తక్షణమే వారి లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అధిక లోడుతో తరలిస్తున్న లారీలను బంద్ చేయాలని విచ్చలవిడిగా ఇసుక దందా చేస్తున్న ఇసుక క్వారీ యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని,సహజ సంపదను అక్రమంగా తరలించుకుంటూ సొమ్ము చేసు కుంటున్నారని,గత ప్రభుత్వంలో ఇలాగే విచ్చల విడిగా దందా కొనసాగిందని,ఈ ప్రభుత్వంలోనైనా మార్పు వస్తుందని ఆశించిన ప్రజల ఆకాంక్ష నెర వేరలేదని అన్నారు.ఇసుక లారీల రవాణాతో అనేకమంది నిరుపేదలు యాక్సిడెంట్లో మరణిస్తున్నారని కాళేశ్వరం నుంచి భూపాల పల్లికి రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారని, ఎప్పుడు ఏం జరుగు తుందో తెలియని పరిస్థితి ఉందని రోడ్లు చూస్తే అధిక లోడ్ ఇసుక లారీలతో రోడ్లు మొత్తం కృంగి పోయి నష్టం జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,తక్షణమే చర్యలు తీసుకోక పోతే ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

# మామిడిపండ్లల్లో అడ్డగోలు రసాయనాలు



**కొల్లాపూర్-నవభూమి :**పండ్లల్లోనే రారాజు అయిన మామిడిని ఇష్టపడని వారుండరు. వేసవి వచ్చిందంటే చాలు మామిడిపండ్ల కోసం జనాలు ఎగబడుతారు. ఇందులో కొల్లాపూర్ మామిడి అంటేనే దేశ విదేశాల్లో ప్రత్యేకమైన గుర్తింపు, రుచికరమైన పం డ్లకు కొల్లాపూర్ జియో లాజికల్ గుర్తింపు పొం దింది. ఇదే అదునుగా భావించి కొందరు స్వార్థంతో కొల్లాపూర్‌తోపాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో మామి డి పండ్లల్లో తియ్యటి విషం నింపుతున్నారు. ఒకప్పుడు సీజన్‌లో మాత్రమే అందుబాటులో ఉండే ఫలాలు నేడు సీజన్‌తో సంబంధం లేకుండా నిత్యం మార్కెట్‌లో అందుబాటులో ఉంటున్నాయి. కాయలు సైతం డిమాండ్‌ను బట్టి 12 గంటలల్లోనే పక్వానికి వచ్చేందుకు విషం నింపి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.ఆదాయం కోసం అక్రమ మార్గం..మామిడిలో అధిక దిగుబడులు రావాలని సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల నుంచి రైతులను కొందరు స్వార్థపరులు దూరం చేస్తున్నారు. కాల్షి యం కార్బైడ్ రసాయనాలు ఉగ్రవాదం కంటే ప్ర మాదమని కోర్టులు చెప్పినా మామిడి కాయల్లో విచ్చలవిడిగా వాడుతూ క్యాన్సర్ వ్యాధిని క్రమేనా పెంచుతున్నారు.మామిడి తోటల్లో రసాయనాల వా డకానికి ప్రధాన కారణం మామిడి కాయలను కొనుగోలు చేసే దళారులని చెప్పవచ్చు. అక్రమ మార్గం లో నిషేధిత రసాయానాలను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పర్యావరణ నిపుణులు ఆరోపిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 33,841,91 ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. ఎకరా మామిడి తోటలో సగటున 2టన్నుల దిగుబడి వస్తోంది. దీనికి అనుగుణంగా కాల్షియం కార్బైట్ రసాయానాలు కూడా వందల కేజీల్లో అక్రమ మార్గంలో నిషేధిత రసాయనాలు చేరుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.కాల్షియం కార్బైడ్..మామిడి కాయలు త్వరగా పక్వానికి తెచ్చేలా ప్ర భుత్వం నిషేధించిన కాల్షియం కార్బైడ్‌ను యధేచ్ఛ గా వాడుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ దళారులు ఇచ్చే కాసులపై పెట్టి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసే కేంద్రాల్లో మామిడి కాయల స్టోరేజీ కేంద్రాల్లో విచ్చలవిడిగా కాల్షియం కార్బైడ్, చైనా ఇథిలియాన్ రసాయనాలను వాడుతున్నారు.ఫ్రూట్ కవర్లో ఇథిలియన్ రసాయనం..మామిడికాయలను ఆకర్షించే కలర్ వచ్చేందుకు ఫ్రూట్ కవర్స్ వాడుతున్నారు. అయితే ఈ కవర్లలో చైనా ఇథిలియన్ రసాయనాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఫ్రూట్ కవర్లలో ఉన్న మామిడిపండ్లు సహజసిద్ధంగా ఉన్న మామిడి పండ్లల్లో రుచి తేడాలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఫ్రూట్స్ కవర్‌పై తయారీ విషయంలో అధికారుల పర్యవేక్షణ కరువైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.12 గంటల్లోనే పండుగా..చెట్టుపై ఉన్న కాయలు పండ్లుగా మారేందుకు రెండు నెలల సమయం పడుతుంది. కానీ దళారుల ఉచ్చులో పడిన మామిడి రైతులు తప్పని పరిస్థితు ల్లో మామిడి కాయలపై చుక్కలు ఏర్పడే కంటే ముం దే కోత కోసి విక్రయిస్తున్నారు. దళారులు మాత్రం మామిడి కాయలను సహజసిద్ధంగా మాగపెట్టకుం డా కాల్షియం కార్బైడ్‌తో మాగబెడుతున్నారు. దీంతో కేవలం 12 గంటలల్లో మామిడి కాయలు పండ్లుగా మారుతున్నాయి. పక్వానికి వచ్చిన మామిడి కాయలను సహసిద్ధంగా మగపెడితే పండుగా మారేందుకు దాదాపు 5రోజుల సమయం పడుతుంది.రసాయన పదార్థాలు తీసుకోవద్దు..ప్రతి వేసవిలో అందరూ ఇష్టంగా తినే మామిడిపండ్లు కాలకుట విషంగా మారుతున్నాయి. మామిడి పండ్లుగా మార్చే క్రమంలో వా డే కాల్షియం కార్బై డ్ రసాయానలతో ప్రజ ల ఆరోగ్యానికి పెను ముప్పు కలుగుతోందని చెప్పవచ్చు. ప్రజలు వీలైనంత వరకు ఆరోగ్యానికి ముప్పు కలిగే రసాయ న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

# కాళేశ్వరంలో ఎక్కడి పనులు అక్కడే



**భూపాలపల్లి-నవభూమి:** కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం వద్ద త్రివేణి సంగమంలో ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు జరిగే సరస్వతీ (అంతర్వాహిణి) పుష్కరాలకు అభివృద్ధి పనులు హడావిడిగా కొనసాగుతున్నాయి. ఆలయాని కి పాలక మండలి లేకపోవడం, ఇన్‌చార్జి ఈవోను ఆలస్యంగా నియమించడం, అభివృద్ధి పనులకు నిధు లు ఆలస్యంగా మంజూరు చేయడంతో పనులు పుష్కరా లు ప్రారంభమయ్యేలోగా పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.ఆలస్యంగా చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశిస్తుండడం తో నా ణ్యతను గాలికి వదిలేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చేసిన పనులకు క్యూరింగ్ లేకపోవడంతో ని ర్మాణాలు పగుళ్లు తేలుతున్నాయి. ప్రభుత్వం పుష్కర పనుల కోసం రూ.25కోట్లు మంజూరు చేసి నా పను లు పూర్తి చేయడంలో అడుగడుగునా నిర్ల క్ష్యం కనిపిస్తున్నది. దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి స్వయం గా పర్యవేక్షిస్తూ ఆదేశాలిస్తున్నా పనులు ముం దుకు సాగడం లేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం పలు పనులను రద్దు చేసిందని, అవి ఎటు మళ్లించారని గ్రామస్తులు ప్రశిస్తున్నారు. మంత్రి ఇలాకాలోని ఈ పరిస్థితులు పాలకులు, అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నా యి. వారం రోజుల్లో పుష్కరాలు ప్రారం భం కానుండగా ఇప్పటికీ ఆలయానికి పా లకవర్గాన్ని నియమించలేదు. త్రివేణి సం గమం వద్ద జలాలు అడుగండడంతో పు ష్కర స్నానాలకు తిప్పలు తప్పేటట్టు లేదు.పుష్కరాలలోగా పూర్తయ్యేనాకాళేశ్వరంలో పుష్కరా పనులు వారం రోజుల్లో పూర్తయ్యేలా కనిపించడంలేదు. ఈ నెల 10 వరకే పూర్తి చేయాలని దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్య ర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించినా ఎలాంటి పురోగతి లేదు. రూ.25 కోట్లతో 63 పనులు చేయాలని నిర్ణయించినప్పటికీ మళ్లీ ఎస్టిమేషన్ మార్చి పనుల సంఖ్య తగ్గించారు. ముఖ్యంగా పుష్కరఘాట్ వద్ద ఆర్చి పనులు ఇంకా కొనసాగుతూనే ఉండగా, బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన వంద గదుల వసతి గృహానికి తు ది మెరుగులు దిద్దడంలో తీవ్ర జాప్యం చే స్తున్నారు. పుష్కరాలకు వచ్చే పీఠాధిపతుల విడిది గృహం పనులు అలాగే ఉన్నాయి. వాటర్ ట్యాంకు నిర్మాణం సగం కూడా పూర్తి కాలేదు. కల్యాణ కట్ట, పిండ ప్రదానం చేసే భవనం నిర్మాణ పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా లేవు. పుష్కరఘాట్ నుంచి వీఐపీ ఘాట్ వరకు మట్టి రోడ్డు పనులు, మసీదు నుంచి వీఐపీ ఘాట్ వరకు డబుల్ రోడ్డు పనులు కొనసాగుతూనే ఉన్నాయి.'బీఆర్ఎస్' పనులు పక్కకు..కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 25 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆలయ పరిధిలో 32 పనులు చేపట్టి, వీటి పర్యవేక్షణ బాధ్యతలను దేవాదాయ, పంచాయతీరాజ్, అటవీ, ఉద్యానశాఖ, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థకు అప్పగించిం ది. ఆలయ ప్రధాన ద్వారం ముందు ఫ్లోరింగ్, కిచెన్‌తో కూడిన హాలు, పేద యాత్రికులు ఉచితంగా వసతి పొందడానికి పదిహేను గదులతో సముదాయం, క్యూ కాంప్లెక్స్, గోదావరి వద్ద పురోహితులు అస్తికల నిమజ్జన పూజలు చేయడానికి, కేశఖండనకు కల్యాణకట్ట, అస్తికలు గోదావరిలో కలపటానికి వచ్చే వారు పడుకోవడానికి ప్రత్యేకంగా పదిహేను గదులతో అపరకర్మ మండపం, ఆల యం వద్ద షాపింగ్ కాంప్లెక్స్, వంద గదులతో ధర్మశాల,ఆది ముఖేశ్వరస్వామి ఆలయం సమీపంలో నలభై గదులతో డార్మిటరీ, నది వద్ద ఉన్న స్నానఘట్టాల నుంచి బస్‌స్టేషన్ వరకు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం, ఆలయ ప్రహరీ, ప్రధాన దేవాల యం ముందు మహా, అభిషేక మండపం, సాలహారం, శ్రీరామాలయం వద్ద ఆర్చి, ప్రహరీ, పాకశాల, కొత్త ధ్వజస్తంభం, శ్రీ శివ కల్యాణ మండ పం, ఆలయం ఉత్తర, దక్షిణ, పశ్చిమ రాజగోపురాలకు కర్ర డోర్లు, సాలహారం నుంచి సరస్వతీ టెంపుల్ వరకు ప్రహరీ, శ్రీపార్వతి అమ్మవారి ఆలయం మండపం విస్తరణ పనులకు నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి చాలా వరకు పూర్తి చేసింది. మిగిలినవి పూర్తి చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ నిధులు ఎటు వెళ్లాయో తెలియని పరిస్థితి ఉంది.

# మావోయిస్టులు మరోసారి రెచ్చిపోయారు



**ములుగు-నవభూమి :**లవాన్లు కూంబింగ్ చేస్తుండగా మావోలు అమర్చిన మదుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ విషాద ఘటన ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలో గల వీరభద్రవరం తడపాల గుట్టలపై జరిగింది. అయితే ఈఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లాలో ఇవాళ (గురువారం) ఉదయం గ్రేహౌండ్స్ జవాన్లు కూంబింగ్ చేస్తున్నారు. ఈ సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. దీంతో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతిచెందారు. వీరు తెలంగాణ గ్రేహౌండ్స్‌కు చెందిన పోలీసులుగా తెలుస్తోంది. ఈ ఘటనను ములుగు ఎస్పీ ఇంకా ధ్రువీకరించలేదు. నిన్న కూంబింగ్‌కు పోలీసు బలగాలు వెళ్లాయి. ఇవాళ(గురువారం) తెల్లవారుజామున మందుపాతర పేలుడు సంభవించడంతో ఈ ఘటన జరిగింది. కొద్ది రోజుల క్రితమే ఆపరేషన్ కగార్‌తో తమకు సంబంధం లేదని వరంగల్ మల్టీజోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన విషయం తెలిసిందే. మందుపాతర పేలిన విషయం తెలియడంతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. మావోయిస్టుల కదలికలపై పోలీసులు నిఘా పెంచారు. ఈ ఘటనతో మరోసారి మావోలు తమ ఉనికిని చాటుకున్నారు.కాగా.. తెలంగాణ, చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లోని కర్రెగుట్టల్లో మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో పోలీసు బలగాలు భారీగా పాల్గొంటున్నాయి. దీంతో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది. మావోల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనివల్ల మావోలకు, పోలీసులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఫలితంగా ఇటు పోలీసులు, పలువురు మావోలు మృతిచెందారు.కేంద్రం చేపట్టిన చర్యలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శాంతికమిటీతో చర్చలు కూడా జరిపారు. కేంద్రప్రభుత్వం మరోసారి ఆపరేషన్ కగార్‌పై ఆలోచించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని పౌర హక్కుల సంఘాల నేతలు కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబట్టారు. కేంద్రం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని పౌర హక్కుల సంఘాల నేతలు కోరారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని లేకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని పౌర హక్కుల సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ క్రమంలో మావోలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని వేచిచూస్తున్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



**పాలకుర్తి నవభూమి మే 09 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాటిమీది హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.స్థానిక గుడివాడ చౌరస్తాలో ఉన్న పంచగుళ్ళ నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర అశేషంగా పాల్గొన్న హనుమాన్ భక్తులు భజనలు, నృత్యాలతో పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగింది.అనంతరం పంచామృతాభిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమనేని వెంకటేశ్వర్ రావు, మాదంశెట్టి భాస్కర్, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.


## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**మహాముత్తారం మే09 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను పరామర్శిస్తూ పర్యటించారు. మహాముత్తారం మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీపతి సురేష్ తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా కోనంపేట గ్రామంలో చిడం లక్ష్మయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు మార్క రాము గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీపతి సురేష్, పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ అనిల్ రెడ్డి, రాధారపు స్వామి, కోనంపేట బీఆర్ఎస్ నాయకుడు పైడి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన సీతాలక్ష్మి



**కొత్తగూడెం మే 9 నవభూమి ప్రతినిధి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల వెంకట శేషగిరిరావు కాంస్య విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం సభలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించిశాలువాతో సత్కరించారు.అనంతరం కేటీఆర్ తో కలిసి ఆమె భోజనం చేశారు.ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాల పై వారితో చర్చించారు.అనంతరం రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, పూర్ణచందర్, నాగరాజు, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లామిక్ బోధనలు మానవ విలువలలో ఉగ్రవాదానికి చోటు లేదు

### రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం మే 9 నవభూమి ప్రతినిధి:** వాక్ఫ్ బోర్డు బహిరంగ సభలకు తాత్కాలిక విరామం తెలిపిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు.భారత్ - పాక్ సరిహద్దు ఉద్రిక్త పై ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆందోళన వ్యక్తం చేస్తూ దేశ రక్షణకు అవసరమైన చర్యలకు మద్దతు తెలుపుతూ ఉగ్రవాదం, పౌరుల హత్యలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారని నయం ఖురేషి శుక్రవారం పేర్కొన్నారు. అదేవిధంగా వాక్ఫ్ బోర్డు సవరణ చేసిన నల్ల చట్టానికి వ్యతిరేకంగా చేపడుతున్న బహిరంగ సభలను ఈ నెల 16 వరకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు బహిరంగ సభలను, కార్యక్రమాలను వాయిదా వేశారని ఇండోర్ ఈవెంట్లు యధావిధిగా కొనసాగుతాయని నయీమ్ ఖురేషి ఒక పకటనలో తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
హైదరాబాద్
శనివారం
10,మే,2025


# సామాజిక సేవ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మహాముత్తారం మే09 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన జాడి సదవలి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ తో అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని యామసాజిక సేవ యూత్ సభ్యులు పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. అతనికి మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. నేతకాని పల్లెకు చెందిన జాడి సదవలి అనే రైతు రెండు ఎకరాల వ్యవసాయం చేస్తుంటాడు. వ్యవసాయంలో దిగుబడి లేక ఆర్థికంగా నష్టపోయాడు. అతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు కలరు. ఆడ పిల్లలందరిని డిగ్రీ వరకు ఉన్నత చదువులు చదివించాడు. వ్యవసాయం పని చేస్తుండగానే సదవలికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. హాస్పిటల్ కి వెళ్లి చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చారు. వారిది రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి, వారి కుటుంబం బాధలో ఉందని సామాజిక సేవ యూత్ సభ్యులకు స్థానిక యువకులు తాటిపెల్లి రాజబాబు, గుంపుల వెంకటేష్ సమాచారం అందించారు. యూత్ సభ్యులు వెంటనే వారి ఇంటికి వెళ్లి మానవత్వంతో సహృదయతతో స్పందించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణస్వామి, రఘు, తరుణ్, రాజారాం మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మహాముత్తారం మే09 నవభూమి:** మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మద్దని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తుడి భాస్కర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, రాష్ట్ర లంబాడి, గిరిజన సంఘ అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్, మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటసాయి నగర్‌లో ప్రారంభమైన గ్రామదేవతల ప్రతిష్ఠ



**కారేపల్లి,నవభూమి,మే9 :** కారేపల్లి మండలం శ్రీవెంకటసాయినగర్‌లో నూతనంగా గ్రామదేవతల ప్రతిష్టకు కాలనీ వాసులు పూనుకున్నారు. దానిలో భాగంగా శుక్రవారం పూజలను వేదపండితులు ప్రారంభించారు. కాలనీ వాసులతో సామూహిక కుంకుమార్చనలు, హోమాలు జరిపారు. కాలనీలో బద్రాయి(నాబిశీల), ముత్యాలతల్లి, శ్రీ అంజనేయ స్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్టకు కమిటీ అధ్యక్షకార్యదర్శులు చందావత్ లక్ష్మన్, కల్తి భాస్కర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈనెల 11వ తేదిన గ్రామదేవతలతో పాటు అంజవేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ట జరపున్నట్లు తెలిపారు. 12వ తేదిన గ్రామదేవతలకు బోనాల సమర్పణ నిర్వహిస్తుమని కమిటీ తెలిపింది. కాలనీ వాసులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా గ్రామదేవతల ప్రతిష్టకు చందాలు వేసుకోని నిర్వహించుకోవటంతో కాలనీ వాసులను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు నగేశ్, రాంబాబు, రామారావు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.


# కదలని బస్సు నెట్టిన ప్రయాణికులు



**ఎర్రుపాలెం,నవభూమి,మే 9 :** కాలం చెల్లిన బస్సులతో ప్రయాణకుల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆగిన బస్సును వెనుకనుండి ప్రయాణికులు నెట్టకపోతే కదిలే పరిస్థితి లేదు,సాక్షాత్తు ఈ సంఘటన శుక్రవారం ఉదయం 6:30 నిముషములకు ఎర్రుపాలెంలో జరిగింది. మధిరడిపో నుంచి విజయవాడ బయలు దేరిన టిఎస్ ఆర్ టిసి (%ూ్రా29%2113) బస్సు అనూహ్యంగా ఎర్రుపాలెంలో ఆగి పోయింది.బస్సులో ఉన్న ప్రయాణికులు పది మంది దిగి నెడితే కానీ సెల్ఫ్ స్టార్ట్ అవ్వటంతో బస్సు కదిలింది.ఉచితబస్సు ప్రయాణం పధకాలతో ప్రభుత్వం కాలం నెట్టుకోస్తుంటే ఈ బస్సు నెట్టుడేందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.కాగా మధిర డిపో బస్ లు కాలం చెల్లినవి అనడానకి ఇదిఒకనిదర్శనం.ప్రభుత్వంకొత్తబస్సులు వేసి ప్రయాణీకుల బాధలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.లేడీకండక్టర్ తో సహా బస్ ను నెట్టడం కోసమెరుపు.

# తడిచిన వరి ధాన్యం కొనుగోలు చేయాలిబీ సిపిఐ

**జూలూరుపాడు, మే 08 (నవభూమి ప్రతినిధి) :**గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన ఐకెపి కేంద్రాల వద్ద ఆరబెట్టిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని సి పి ఐ పార్టీ అనుబంధ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రం వద్ద తడచిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలలో, కల్లాల వద్ద వర్షాల వల్ల తడచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యంలో తేమ శాతం తాలూ తదితర కారణాలతో కొనుగోలు సంస్థలు కుంటి సాకులు చెబుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యవసాయ శాఖ మాత్యులు జోక్యం చేసుకొని నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు బాధ్యత తీసుకొని జిల్లావ్యాప్తంగా అకాల వర్షాలకు నష్టపోయిన వరి రైతులు మామిడి రైతులు పండ్లు,కూరగాయ తోటలు సాగు చేస్తున్న రైతాంగానికి ఆసరాగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఎల్లంకి మధు,నాగుల్ మీరా,చాంద్ పాషా,రాజు,ప్రభాకర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తార్‌మార్..టక్కర్ మార్!

**మహబూబ్‌నగర్-నవభూమి :**వనపర్తి జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కేటాయింపుల్లో వింత పోకడలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి అయ్యే జిల్లా వనపర్తి. సాగునీటి వనరుల లభ్యత పెరిగిన తర్వాత వరి సాగు కూడా గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సేకరణ కూడా ప్రతీ ఏటా ఎక్కువగానే జరుగుతోంది. ఈ జిల్లాలోనే సీఎంఆర్ పెండింగ్ మిల్లర్లు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. సీఎంఆర్ ఇవ్వని మిల్లులు, కేసులు నమోదైన మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయొద్దని ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకుంది. వనపర్తి జిల్లా పరిధిలో చాలా డీఫాల్ట్ మిల్లులు కూడా ఉన్నాయి. వాటిని బ్లాక్ లిస్టులో చేర్చినప్పటికీ.. ఏదో లొసుగు చూపెట్టి అధికారులు ధాన్యం కేటాయింపులు చేస్తున్నారు. అది ఒకవేళ ఉన్నతాధికారులకు తెలిస్తే.. తప్పులను సరిదిద్దుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. తాజా ఉదంతం కూడా దాదాపు అలాంటిదే.. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని ఓ బాయిల్డ్ మిల్లుకు 2022-2023 వానాకాలం సీజన్‌కు సంబంధించి భారీ మొత్తంలో ధాన్యం కేటాయించారు. నిర్ణీత గడువు ముగిసినప్పటికీ ఆ మిల్లర్ సీఎంఆర్‌ను అప్పగించలేదు. కొన్నిరోజుల తర్వాత ఆ మిల్లులో తనిఖీలు చేసిన డీఎస్‌వో కాశీవిశ్వనాథ్ బృందం అక్కడ ధాన్యం నిల్వలు లేవని గుర్తించింది. లోతుగా విచారణ చేయగా.. ఆ మిల్లుకు రెండు కోడ్లు ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో అధికారులు మామూళ్లకు ఆశపడి రెండు వేర్వేరు కోడ్లను ఇచ్చినట్లు తేలడంతో, సదరు మిల్లును బ్లాక్ లిస్టులో ఉంచారు. కానీ ప్రస్తుత రబీ సీజన్‌లో తిరిగి ఆ మిల్లుకు ధాన్యం కేటాయించారు.40 ట్రక్కుల ధాన్యం కేటాయింపుబ్లాక్ లిస్టులో ఉన్న సదరు మిల్లర్‌కు సంబంధించిన మిల్లు వేరే పేరుతో ఉందనే సాకుతో దాదాపు 40 ట్రక్కుల ధాన్యం కేటాయించారు. దాన్ని నిబంధనలకు విరుద్ధంగా గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని విజయ గోదాముల్లో తొలుత నిల్వ చేశారు. వాస్తవానికి ఒక జిల్లా ధాన్యం మరో జిల్లాలో నిల్వ చేయడానికి లేదు. అయితే నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారనే విషయం బయటకు రావడంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో అధికారులు ఆ 40 ట్రక్కుల ధాన్యాన్ని పెబ్బేరు మండలంలోని ఓ గ్రామంలో ఉన్న మరో బాయిల్డ్ మిల్లుకు తరలించారు. ఇప్పటికే 2022-23 రబీ సీజన్‌లో వేలం



వేసిన ?ధాన్యం మాయం చేసిన మిల్లులకు కూడా ప్రభుత్వం ధాన్యం కేటాయించాలని ఆదేశాలు ఇవ్వడంతో పాటు మిల్లుల సామర్థ్యానికి మించి కేటాయింపులు చేయాలని కూడా చెప్పింది. అయినప్పటికీ అధికారులు బ్లాక్ లిస్టెడ్ మిల్లులకు కేటాయింపులు చేస్తూ, విషయం బయటకు వస్తే తిరిగి సరిదిద్దుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు.60 మంది రైతులకు అందని డబ్బు సాధారణంగా ప్రతీ ఏటా ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, ఏఎంసీల ఆధ్వర్యంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఆ ధాన్యాన్ని సీఎంఆర్ కోసం మొదట ఆయా జిల్లాల పరిధిలోని మిల్లులకు కేటాయిస్తుంది. ఎక్కువ ధాన్యం వస్తే మిల్లులు ఎక్కువగా ఉన్న ఇతర జిల్లాలకు తరలిస్తుంది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రవాణా టెండర్లు దక్కించుకున్న వారు ఏర్పాటు చేసిన లారీల్లో ఆయా మిల్లులకు పంపిస్తారు. అక్కడ ధాన్యాన్ని తూకం వేసుకుని.. దాని ప్రకారం ట్రక్ షీట్లు జనరేట్ చేసుకుని.. తిరిగి మిల్లర్లు పౌరసరఫరాల శాఖకు పంపిస్తారు. అప్పుడు అధికారులు ట్యాబ్ ఎంట్రీ చేసి.. వాటిని రైతుల ఖాతాల్లో పేమెంట్ కోసం పంపిస్తారు. అయితే పెబ్బేరులో మొదట కేటాయింపులు చేసిన బ్లాక్‌లిస్టు మిల్లు నుంచి తక్‌పట్టీలు జనరేట్ చేయలేదు. దాదాపు 40 ట్రక్కులు పంపించి 16 రోజులపైనే అవుతోంది. ఇప్పుడు వాటిని మరో మిల్లుకు తరలించినప్పటికీ.. ఇంకా తక్‌పట్టీలు జనరేట్ కాలేదు. దీంతో ధాన్యం విక్రయించిన దాదాపు 60 మంది రైతులు డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో డబ్బు జమయ్యేందుకు ఇంకా ఎన్నిరోజులు పడుతుందో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి.

# ఆర్టీసీ ఆదాయానికి ఈవీ దన్ను

**సూర్యాపేట-నవభూమి :**ఎలక్ట్రిక్రల్ బస్సుల కాంట్రాక్టు దక్కించుకున్న జేబీఎం సంస్థ నల్లగొండ రీజియన పరిధిలోని సూర్యాపేట డిపోకు ఇప్పటికే 45 విద్యుత బస్సులు పంపించింది. నల్లగొండ డిపోకు త్వరలో రానున్నాయి. ఆయా బస్సులను చార్జింగ్ చేసేందుకు అవసరమైన స్టేషన్లను ఆయా డిపోల్లో సిద్ధం చేశారు. బస్సులు రోడ్డెక్కగానే ప్రస్తుతం నడుస్తున్న డీజిల్ బస్సుల్లో పాత వాటిని తొలగించనున్నారు. వాటిని తుక్కు కిందకు పంపనున్నారు. అయితే సూర్యాపేట డిపో నుంచి విద్యుత బస్సులు రోడ్డెక్కిందుకు ప్రధానంగా విద్యుత అవసరం ఉంది. చార్జింగ్ కోసం 33/11కేవీ విద్యుత లైన అవసరం కాగా జేబీఎం సంస్థ విద్యుత సంస్థ నుంచి ప్రత్యేకంగా డిపోలకు విద్యుత లైనను ఏర్పాటుచేసుకుంటుంది. అయితే సూర్యాపేటలో విద్యుతలైన ఏర్పాటులో ఆలస్యంకావడంతో విద్యుత బస్సులు రోడ్డెక్కేందుకు ఆలస్యమవుతోంది. త్వరలో విద్యుత లైన పనులు పూర్తికానున్నాయి.రూ.20 నుంచి రూ.7కు తగ్గిన ఖర్చుఎలక్ట్రిక్రల్ బస్సులతో ఆర్టీసీకి ఖర్చు తగ్గనుంది. ప్రస్తుతం డీజిల్ బస్సులకు కిలోమీటరు సుమారు రూ.20 వరకు ఆర్టీసీకి ఖర్చు వస్తోంది. అదే విద్యుత బస్సులతో అయితే కిలోమీటరుకు రూ.6 నుంచి రూ.7 వరకు ఖర్చు రానుంది. దీంతో ఆర్టీసీ సంస్థకు ఖర్చు తగ్గనుంది. అంతేకాకుండా విద్యుత బస్సుల నిర్వహణ కూడా ఆర్టీసీకి సంబంధం లేదు. బస్సుల చార్జింగ్, విద్యుత బిల్లులు, బస్సుల మెయింటెన్స, డ్రైవర్ల వేతనాలు కూడా జేబీఎం సంస్థ చెల్లించనుంది. దీంతో ఆర్టీసీపై ఆర్థికభారం తగ్గనుంది.పూర్తయిన మొదటి విడత డ్రైవర్ల నియామకంవిద్యుత బస్సులను నడిపేందుకు అవసరమైన డ్రైవర్లను ఇప్పటికే నియమించారు. జేబీఎం సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన డ్రైవర్లను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చారు. రెండో విడత డ్రైవర్ల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. విద్యుత బస్సులతో డ్రైవర్లకు పెద్దగా ఇబ్బందులు ఉండవు. ఆటో గేర్ కావడంతో ఎలాంటి అలసట లేకుండా బస్సులను నడిపే అవకాశాలు ఉన్నాయి. డీజిల్ బస్సులకు తరుచూ గేర్లు మార్చాల్సి ఉండటంతో ఇబ్బంది పడేవారు. విద్యుత బస్సులకు ఎలాంటి గేర్లు ఉండవు, ఎక్స్‌కలేటర్‌పై కాలుమోపితే వెంటనే వేగాన్ని అందుకుంటుంది.పర్యావరణ రహితంవిద్యుత బస్సులతో పర్యావరణానికి మేలు జరుగనుంది. డీజిల్ బస్సుల పొగతో అటు పర్యావరణానికి, ఇటు ప్రయాణికులకు కాలుష్య సమస్య ఉండేది. ఇప్పుడా సమస్య ఉండకపోవడంతో పాటు ప్రయాణికులు స్వచ్ఛమైన గాలిని తీసుకునే వీలు కలుగుతుంది. దీనికి తోడు శబ్ధకాలుష్యం కూడా ఉండదు. విద్యుత బస్సులకు ముందు, వెనుక భాగంలో సస్పెన్షర్లు ఏర్పాటుచేశారు. దీంతో




బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి కుదుపులు లేకుండా హాయిగా ప్రయాణించవచ్చు. అదేవిధంగా బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో ప్రయాణికుల వివరాలు నమోదు కానున్నాయి.ఒకసారి చార్జింగ్‌తో 300 కిలోమీటర్ల వరకు..విద్యుత బస్సులకు ఒకసారి చార్జింగ్ చేస్తే సుమారు 250 నుంచి 300 కిలోమీటర్లు వరకు ప్రయాణం చేయనున్నాయి. బస్సుకు ఫుల్ చార్జింగ్ చేయడానికి గంటన్నర సమయం పట్టనుంది. సూర్యాపేట, నల్లగొండ డిపోల్లో విద్యుత బస్సులను చార్జింగ్ చేసేందుకు ఒక్కో డిపోలో 14 స్టేషన్లు ఏర్పాటుచేశారు.సమీప ప్రాంతాలకు మాత్రమే..ప్రస్తుత డీజిల్ బస్సుల మాదిరిగా దూరప్రాంతాలకు విద్యుత బస్సులు వెళ్లలేవు. డీజిల్ అయిపోతే సమీపంలోని డిపోలో నింపుకునే వారు కానీ విద్యుత బస్సులు 300 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తే వాటికి చార్జింగ్ పెట్టాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతానికి అన్ని డిపోల్లో చార్జింగ్ స్టేషన్లు లేవు. దీంతో ప్రస్తుతానికి సమీపంలోని పట్టణాలు, గ్రామాలకు మాత్రమే విద్యుత బస్సులు నడపనున్నారు. ఎక్కువగా ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు ప్రస్తుతం సిద్ధంగా ఉండడంతో ఆర్టీసీ అధికారులు వీటిని హైదరాబాద్, విజయవాడ, నల్లగొండ, ఖమ్మంతో పాటు 300 కిలోమీటర్లలోపు దూరం ఉన్న పట్టణాలకు నడిపించనున్నారు.పర్యావరణానికి మేలు సూర్యాపేట డిపోలో విద్యుత బస్సులు త్వరలో రోడ్డెక్కనున్నాయి. విద్యుత లైన ఏర్పాటులో ఆలస్యమైంది. నల్లగొండ డిపోకూ విద్యుతబస్సులు రానున్నాయి. ఈ బస్సులతో ఆర్టీసీకి ఖర్చు తగ్గనుంది. పర్యావరణానికి కూడా మేలు చేకూరనుంది. ప్రయాణికులకు కూడా సుఖప్రయాణం కలగనుంది. విద్యుత బస్సులు నడిపేందుకు అవసరమైన డ్రైవర్లను నియామకం చేసి వారికి శిక్షణ పూర్తిచేశారు.

# ముచ్చటగా మూడో షెడ్యూల్

**నల్లగొండ-నవభూమి :** ఈ షెడ్యూల్ ప్రకారం మే 14 నుంచి జూన 10 వరకు ఒకటి నుంచి 6వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్‌లు, 2, 4, 6 వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు జరగనున్నాయి. అయితే షెడ్యూల్‌లో ప్రాక్టీకల్స్ పరీక్షల ప్రస్తావన లేకపోవడంతో థియరీ పరీక్షల అనంతరం ప్రాక్టీకల్స్ పరీక్షలు నిర్వహిం చే యోచనలో యూనివర్సిటీ ఉన్నట్లు తెలుస్తోంది. పీజీ సెట్ పరీక్ష తేదీలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పుడైనా డిగ్రీ పరీక్షలు సజావుగా నిర్వహించాలని విద్యార్థులు కో రుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు తమకు రావాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తేనే పరీక్షల నిర్వహణకు సహకరిస్తామని లేనిచో బహిష్కరిస్తామని మునుపటి వాదననే మరోమారు తెరపైకి తీసుకొస్తున్నారు. దీంతో పరీక్షల నిర్వహణ ప్రభుత్వ గోల్‌లోకి చే రింది. యాజమాన్యాల డిమాండ్ మేరకు బకాయిలను వి డుదల చేసి పరీక్షల నిర్వహణకు సహకరిస్తుందా? లేక ఇప్పటి వరకు ప్రదర్శిస్తున్న మొండి వైఖరినే కొనసాగించనుందో వేచిచూడాలి. రాష్ట్రంలోని మరో 4 యూనివర్సి టీ లు కూడా వాయిదా పడిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల రీ షెడ్యూల్‌ను విడుదల చేశాయి.ముచ్చటగా మూడోసారి...ఒకే విద్యా సంవత్సరంలో ఒకే విధమైన డిగ్రీ సెమిస్టర్ పరీక్షలకు ముచ్చటగా మూడోసారి షెడ్యూల్ జారీ చేయ డం ఎంజీయూ చరిత్రలో సుమారుగా ఇదే ప్రథమని ప లువురు పేర్కొంటున్నారు. మూడేళ్లుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో ఎంజీ యూ పరిధిలోని 62 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు తమకు రావాల్సిన సుమారు రూ.100 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెం ట్ బకాయిల విడుదల కోసం పరీక్షలపై బహిష్కరణాస్త్రాన్ని ప్రయోగించాయి. దీంతో 2024-25 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ వరకు జరుగాల్సిన 2, 4, 6 రెగ్యులర్, 1, 3, 5 బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్స్ పరీక్షలు వా యిదాపడ్డాయి. అలాగే ఏప్రిల్ 11వ తేదీ నుంచి ప్రారం భం కావాల్సిన 1 నుంచి 6 సెమిస్టర్స్ బ్యాక్‌లాగ్, 2, 4, 6 సెమిస్టర్స్ రెగ్యులర్ పరీక్షలను ఏప్రిల్ 17వ తేదీ వరకు వాయిదా వేశారు. అయినా ప్రైవేట్ యాజమాన్యాలు మె ట్టు దిగకపోవడంతో ఏకంగా మే 14వ తేదీ వరకు సెమిస్టర్ పరీక్షలను యూనివర్సిటీ వాయిదా వేసింది. ప్రైవేట్ యాజమాన్యాల బహిష్కరణాస్త్రంతో అన్ని కళాశాలల్లో ప్రాక్టికల్స్, సెమిస్టర్ పరీక్షలు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో వాయిదా పడిన థియరీ పరీక్షలన్నింటినీ మే 14 నుంచి జూన 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ముచ్చటగా మూడోసారి పరీక్షల షెడ్యూల్‌ను ప్ర కటించింది. ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి పరీక్షల నిర్వహణకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వి డుదలపై ప్రభుత్వ వైఖరిలో మార్పురాకుంటే మరోమారు పరీక్షలను బహిష్కరిస్తామని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ క ళాశాలల యిజమాన్యాల అసోసియేషన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. దీంతో పరీక్షల నిర్వహణపై జిల్లాలోని సుమారు 25వేల మంది డిగ్రీ విద్యార్థుల్లో ఉత్కంఠ నెలకొంది.మే 14 నుంచి ఎంజీయూ డిగ్రీ పరీక్షలు ఎంజీయూ పరిధిలోని డిగ్రీ పరీక్షలను మే 14 నుంచి నిర్వహించనున్నట్లు సీఈవో డాక్టర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. గతంలో వాయిదా వేసిన పరీక్షల నూతన టైం టేబుల్ ను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవిలతో కలిసి గురువారం విడుదల చేశారు. పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు.

# యోగ అందరికి ఉపయోగం

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీఎస్పీ రెహమాన్





**కొత్తగూడెం మే 9 నవభూమి ప్రతినిధి:** మానసిక ఒత్తిడి అధిగమించేందుకు యోగా ఒక్కటే అత్యుత్తమ మార్గమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రముఖ యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. చిన్నప్పటి నుండే యోగ పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా చేకూరే ప్రయోజనాలను చెప్పి పిల్లల్లో స్ఫూర్తి నింపారు. శిక్షణ పొందిన వారికి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించి అభినందించారు.

# రూ. 41 లక్షల గంజాయి పట్టివేత

## 75 కేజీల గంజాయితో పాటు కారు స్వాధీనం



**భద్రాచలం మే 9 నవభూమి ప్రతినిధి:** గంజాయి డ్రగ్స్ నియంత్రణ లో భాగంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. భద్రాచలం ప్రాంతంలోని గోదావరి ఇసుక ర్యాంప్ సమీపంలో అనుమానంగా వెళుతున్నటువంటి కారును తనిఖీలు నిర్వహించగా అందులో 75 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీఐ రమేష్ తెలిపారు.ఒరిస్సా నుంచి రాజస్థాన్ కు అక్రమంగా తరలిపోతున్న ఈ గంజాయిని శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ టీం దాడి చేసి పట్టుకున్నారు. గంజాయి, కారుతో కలిపి రూ. 41 లక్ష విలువ ఉంటుందని అంచనా వేశారు. గంజాయి ని పట్టుకున్న కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. గంజాయిని తీసుకు వెళుతున్నటువంటి రాజస్థాన్ కు చెందిన అనిల్ కుమార్ శర్మ ముఖేష్ కుమార్ దేవ్ లను అరెస్ట్ చేశారు. పాల్వంచకు చెందిన దుర్గాప్రసాద్ గంజాయి సరఫరా చేశాడని నిందితులు విచారణలో వెల్లడించారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి పట్టుకున్న టీంలో తిరుపతి ఏ ఈ యస్.రమేష్ ఈ ఐ. కరీం, హెచ్‌సి బాలు, హెచ్‌సి.సుధీర్, ఈ సి.హరీష్, ఈసి.విజయ్ ఈ సి.హనుమంతు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశారు. ఈ డ్రైవ్ లో భాగంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ లు గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ టీంను అభినందించారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని చండీసహిత రుద్రహోమం

**ఎర్రుపాలెం,నవభూమి,మే 9 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భారత్-పాకిస్తాన్ యుద్ధ నేపథ్యంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని తెలంగాణ ప్రభుత్వం,దేవాదాయశాఖ ఆదేశాలతో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలోఆలయంలోచండీ రహిత మహారుద్రహోమంఅనంతరంపూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారత త్రివిధదళాలు క్షేమంగా ఉండాలని వెంకటేశ్వరునిఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా భారత వైమానిక దళం,నావికా దళం,సైన్యానికి దైవికబలరక్షణ,స్వామి వారిఆశీస్సులుఉండాలనిప్రత్యేక పూజలు నిర్వహించినట్లు శ్రీనివాస శర్మ తెలిపారు. శౌర్యానికి,ధైర్యానికి ప్రతీకలైన భారత సైనికుల భద్రత,ఆరోగ్యం,శ్రేయస్సు కోసం, అలాగే దేశవ్యాప్తంగా శాంతి సామరస్యం నెలకొనాలని ఆలయమునందు చండీ సహిత రుద్రహోమం నిర్వహించారు. భారతావనిపై స్వామివారి కృపాకటాక్షం ఉండాలని,భారత సాయుధ దళాలకు సంపూర్ణ దిగ్విజయంచేకూరాలని అర్చకు లు స్వామివారిని అమ్మవార్లను కోరారు. ఈ కార్యక్రమంలో సూపరెంట్ కె విజయ కుమారి,వేద పండితులు,అర్చకులు, ఆలయ సిబ్బంది,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

